# ఇల్లాలికి కావలసినదేమిటి?

రచన:
వి. సూర్యనారాయణ

సుధాకర్ ప్రాక్టీసు పెట్టి రెండు సంవత్సరాలే అయినా, ప్రజల్లో మంచి డాక్టరు అని పేరు వచ్చింది.

వివాహము అయి రెండు సంవత్సరాలయినా, తన భార్య శాంతిని తీసుకురావడము అరుదు

B. A. చదివిన శాంతి ఎప్పుడూ సరదాగా, కలుపుగోరు తనంగా షికార్లకు, సినిమాలకు వెళ్ళేది. తన పెళ్ళికి ముందు అందమైన కలలు కనేది. తనూ, తన భర్తా కలసి సరదాగా తిరగడం, తన సంసారం సుఖశాంతులతో గడచి పోవాలని కోరుకొనేది.

సుధాకర్ ఉదయాన్నే హాస్పిటల్‌కి వెళ్ళడం, ఒకొక్క రోజున అర్జంటుగా రావాలంటే ఉదయాన్నే పోవడం, పేషెంటుకి రిలీఫ్ అయిందాకా హాస్పిటల్లోనే ఉండిపోవడం జరిగేది.

కాని, శాంతి మనస్సు మనస్సులో లేదు.

తను జీవితంలో కోరుకొన్నది ఒకటి....కానీ జరిగేది మరొకటి। దానిని చూపి సహించలేక పోయింది. అలా అని భర్తను వ్యతిరేకించలేదు.

ఆడది తనజీవితంలో కొన్ని ఆశయాలను ఆధారం చేసుకొంటుంది. ఆ ఆశలు అడియాసలు అయినపుడు జీవితం మృతసాయ మవుతుందేమో।

ప్రతి ఆడది కోరుకొనేది ప్రతి అనురాగం. అదే తన జీవితానికి కరువయిననాడు, ఆ సుకుమారిహృదయం ఎంత బాధ పడతాదో చెప్పన వీలుకాదుకదా మరి। తనకు ఏం లోటు....అన్నీ వున్నాయి. తన భర్త మాత్రము తన మనస్సుని గుర్తించలేని అసమర్థుడు కాదు। కానీ తన మనస్సును అర్థం చేసుకొనే సమయము లేదేమో।

ఒకనాడు అడిగింది శాంతి - 'ఏమండీ। లైట్‌హౌస్ చూద్దామండీ।' అని.

అది ఎప్పటి కోరికో తనకు మరి. అపుడే ఒక పేషెంట్ గురించి పుస్తకం చదువుతూ రిపోర్టు పరిశీలించేందుకు కూర్చున్నాడు.

ఆమె మృదువైన కంఠధ్వనికి తల ఎత్తి చూసి— 'ఇప్పుడా?' అన్నాడు కొంచెం ఆశ్చర్యంగా.

'మీకు పని వుంటే వద్దు।' అన్నది నిరాశగా శాంతి.

అంతే సుధాకర్ తన పనిలో నిమగ్నుడై పోయాడు.

శాంతికి తల తిరిగి పోయింది. మానవ జీవితంలో సంభవాలయినపుడు, అసంభవాలయినపుడు ఆ మానవుడు దిగ్భ్రాంతి అవడం తథ్యం. అది సహజం. సుందరంగా ఊహించిన భవిష్యత్తుకు, వర్తమానంలో స్థానం లభించనపుడు జీవితం నిరాశ, నిస్పృహ అవుతుంది. ఒకసారి గడియారం వంక చూసింది. సరిగ్గా 12 గం॥లు అవుతుంది. కళ్ళు మూసుకొంది. నిద్రాదేవి ఆమెను తన ఒడిలోనికి చేరదీసింది.

* * *

రోజులు గడుస్తున్నాయి. సుధాకర్ జీవితములో మార్పు రాలేదు. ఒక రోజున తన స్నేహితుడు మధు యింటి కెళ్ళాడు సుధాకర్.

మధు, తను చిన్ననాటి స్నేహితుడు. ఎన్నో సార్లు సుధాకర్‌ని తన యింటికి రమ్మనేవాడు మధు. తీరిక లేనందున వెళ్ళేవాడు కాదు. అనుకోకుండా తన యింటికి వచ్చిన సుధాకర్‌ని ఆహ్వానించాడు మధు.

ఇద్దరూ లోపల డ్రాయింగ్ రూములో కూర్చున్నారు. 'లలితా। ఒకసారి యిలా రా।' అన్నాడు మధు.

కర్టెను తొలగించుకొని డ్రాయింగ్ రూములోనికి వచ్చింది. 'సుధాకర్। ఈమె నా మిసెస్ పేరు లలిత. ఇతను నా చిన్ననాటి స్నేహితుడు. ఈ ఊళ్ళో పెద్ద డాక్టర్లలో ఒకడు।' అన్నాడు మధు.

ఒకళ్ళ నొకళ్ళు పరిచయం చేస్తూ నమస్కారం చేశారు.

కాస్సేపటికి కాఫీ టిఫిన్లు తీసుకు వచ్చిందామె.

సుధు ట్రే లోంచి ప్లేట్లు తీసి అందించాడు సుధాకర్‌కు.

మాటల సందర్భములో 'ఏమండీ। మీ మిసెస్‌ను తీసుకరాక పోయారా?' అన్నది నవ్వుతూ లలిత.

సుధాకర్‌కు సమాధానం ఏం చెప్పాలో తోచలేదు తనకు.

'తీసుక రాలేదు....నేనే వచ్చాను।' అన్నాడు తల వంచుకొని.

కాఫీ, టిఫెను అయిన తర్వాత 'సుధాకర్? లలిత చాలా బాగా డ్రాయింగ్ వేస్తుంది।' అన్నాడు మధు,

'అలాగా!' అన్నాడు సుధాకర్.

మధు ఒక ఆల్బమ్ తెచ్చి, కొన్ని బొమ్మలు లలిత వేసినవి చూపించాడు. ప్రతి దానికి 'ఇది ఎలా వుంది?' అని అడుగుతూ చూపిస్తున్నాడు. కొన్ని బొమ్మలు గోడకు తగిలించి వున్నాయి. అవి చూపించుతూ లలిత కళాత్మకమును ఘడి-ఘడికి పొగుడుతున్నాడు మధు.

మధు మాటలు వింటుంటే సుధాకర్‌కి ఒక్కపారి శాంతి మీదకు పోయింది మనసు.

'ఇప్పుడు శాంతి ఏం చేస్తూంటుంది! తన కోసం ఎదురుచూస్తూ వుంటుంది. సుధాకర్! లలిత చిత్రలేఖన ఎలా వుంది? నీ ఒపీనియన్ చెప్పు.' అన్నాడు మధు, నవ్వుతూ.

ఎదురుగా లలిత నిలబడి వుంది. భర్త ప్రోత్సాహం వుండాలే గాని, భార్య చిత్రలేఖనం ఎందుకు బాగుండదు అనిపించింది సుధాకర్‌కి.

'చాలా బావున్నాయి. ప్రతి చిత్రములోను జీవం వుట్టి పడుతున్నది. శాంతికి వున్న అందం ఆమెలో కనిపించ లేదు.'

'అలాగే వున్నాయి ఆ చిత్రాలు కూడా!'

'ఇక వెళ్ళొస్తాను.' అని లేచాడు సుధాకర్.

'మేము సినిమాకి వెడుతున్నాము.' అంటూ లేచాడు మధు.

* * *

కారులో కూర్చున్న సుధాకర్‌కి మనస్సు వ్యాకులంగా వుంది. మధు జీవితాన్ని చూశాడు తను. తనూ సంసారం చేస్తున్నాడు. కానీ ఈ రెండింటిలో చాలా వ్యత్యాసమున్నట్లనిపించింది తనకు.

శాంతి తనతో సినిమాకి వచ్చి ఎన్ని రోజులయిందో! తాను పట్టుమని పది నిమిషాలయినా శాంతితో కూర్చొని సరదాగా మాట్లాడ్డం ఎరుగడు. తన ప్రవర్తన మూలంగా శాంతి మనస్సు ఎంత బాధ పడుతుందో! తన ఈ ప్రవర్తనకు కారణం? తన ప్రాక్టీసా? తన మనస్తత్వము కూడా ఇందుకు కారణమా? ఏది ఏమైనా తన ప్రవర్తన మార్చుకోవాలి. శాంతికి సుందరస్వప్నము అందించాలి! తన మనస్సుకి ఆనంద పెట్టాలి.

పోర్టికోలో కారాగింది. కాలింగ్ బెల్ విని శాంతి తలుపు తీసింది. ఆమె కళ్ళు తిరుగుతున్నాయి. 'శాంతీ! భోజనం చేశావా?' అని ప్రశ్నించాడు సుధాకర్.

విూ కొరకు....

మేము

తయారిస్తున్నాము.

SNH

శ్రీ నిత్యా బనియన్లు

* బనియన్లు

* జెట్టీలు

* ఫేన్సీ కలర్ రకాలు

: తయారించువారు :

Sri Nithya Hosieries

11-C, Ramaiah Colony,

TIRUPUR - 638 602.

Stockists :-

G. K. Banians

Vastralatha, Vijayawada - 520 001.

'లేదు. మీరు రాలేదు గదా !' అన్నది నెమ్మదిగా.

ఆమెలోని విజ్ఞానానికి, నిర్మలత్వానికి కలువరేకుల్లాంటి ఆ స్త్రీ మూర్తి కళ్ళల్లో ప్రకాశిస్తున్న పవిత్రతకు ముగ్ధుడై, ఆమె చెయ్యి పట్టుకొన్నాడు.

'అరె ... టెంపరేచరు వుందే !' అంటూ టెంపరేచరు చూశాడు.

'ఈ కేప్సూల్స్ వేసుకొని పడుకో ! రేపు ఉదయానికి తగ్గుతుంది.' అన్నాడు సుధాకర్.

డ్రాయరు సొరుగు తీసి మాత్రలు వేశాడు. శాంతి నిద్ర పోయింది. కాని, సుధాకర్‌కు నిద్ర పట్టలేదు ఏదో ఆలోచిస్తూ శాంతి బెడ్ మీద కూర్చున్నాడు. ఆ నిశీద వాతావరణం నిశ్శబ్దంగా వుంది. తాను తెచ్చిన పూల పరిమళ సుగంధం ఇల్లంతా వ్యాపించింది. శాంతి కళ్ళు తెరచింది.

'ఎలా వుంది ?' అని అడిగాడు సుధాకర్.

అది చూసి ఆనందంతో శాంతి 'ఫీవరు తగ్గిపోయింది. మీరు నిద్ర పోకుండా యింకా కూర్చున్నారా ?'

'నేనుడాక్టరుని. అవసరమయితే నా పేషంటు సుఖం కోసం నేను నిద్ర మానుకోవాలి.'

'నాకు స్వస్థత చేకూరక పోతే ?'

'అది అసంభవం !' అన్నాడు సుధాకర్. 'శాంతీ ! క్షమించు. నీ హృదయం గాయపడింది. అందుకు బలమైన కారణం నేను యిపుడు తెలుసుకొన్నాను. నీ ఆరోగ్యం కోసం, నీ సుఖం కోసం నీకు ఏం కావాలన్నా యివ్వడానికి సిద్ధంగా వున్నాను. నన్ను క్షమించు. ఆమె ముఖం మీదపడ్డ ముంగురులను సవరించుతూ, తన హృదయానికి దగ్గరగా ఆమెను చేరదీసుకొన్నాడు. పశ్చాత్తాపం పొందుతూ శాంతిని ముద్దుల వర్షం కురిపించాడు. దానితో శాంతి ఆనందం వర్ణనాతీతం ! ఆమె మనస్సు పొంగిపోయి నందనవనంలో పారిజాతం లాగా విహరించింది సంతోషంతో పులకించి పోయింది. భర్త వక్షం మీద వాలి పోయింది.

'హే....భగవాన్ ! ఇన్నాళ్ళకి నా కోరిక తీర్చావా !' అని మనస్సులో అనుకొంది,

ఇంక ఆ యిల్లాలికి కావలసినదేమిటి చల్లని సంసారంలో పూలవాన కురుస్తుంటే - చంద్రుని చూచిన మబ్బు వలే శాంతి మనస్సు ప్రకాశిస్తుంది.

ఇంతకంటే యిల్లాలికి కావలసిన దేమిటి గృహమే కదా స్వర్గసీమ !


ELLEN
యెలెన్
ISI
15: 325
మోటారు మరియు పంపులు
ఆంధ్ర ప్రభుత్వముచే అధికారము పొందియున్నది.



Totally Enclosed Mono block
Manufacturers of :-
3 Phase Motors Pumps, Domastic Pumps Mono Blocks



Open Type Monoblock
For PARTICULARS
ELLEN INDUSTRIES
Peelamedu, Coimbatore - 641 004.
బ్రాంచి :
యెలెన్ ఇండస్ట్రీస్
7-3-177, ఘన్‌మండి, సికిందరాబాదు-3 (ఏ. పి.)